క్లుప్తంగా

మిర్చి పంటల పరిశీలన



దాచేపల్లి : తుఫాన్ నేపథ్యంలో మిర్చిపంటలో మొక్కల మధ్య నిలిచిన నీటిని బయటకు తోడాలని ఉద్యానవన శాఖ అధికారి వై.మోహన్ తెలిపారు. దాచేపల్లిలో మిరప పంటలను గురువారం ఆయన పరిశీలించారు. వర్షాలకు వాలిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి చుట్టూ మట్టిని పెట్టాలని, ఉరకెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు లీటర్ నీటిలో 10గ్రాముల యూరియా ద్రావణాన్ని కలిపి వారానికి రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. వడలిన మొక్కలకు లీటర్ నీటిలో 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్‌ను కలిపి పిచికారీ చేయాలని, బ్యాక్టీరియా, ఆకు మచ్చ వంటి తెగుళ్లు రాకుండా ముందస్తుగా 10 లీటర్ల నీటిలో 30గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని చెప్పారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



దాచేపల్లి : అయ్యప్ప నామస్మరణతో నారాయణపురం మారుమోగింది. ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు సాయికర్ణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నారాయణపురంలో నిర్వహించారు. అయ్యప్పస్వామికి 18 రకాల అభిషేకాలు చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి మాలధారులు భారీగా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని భజన చేశారు. జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎనుముల మురళీధర్‌రెడ్డి, నాయకులు కొప్పుల రవికుమార్ తదితరులు పడిపూజలో పాల్గొన్నారు. స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు.

నేడు షాదీఖానా ప్రారంభం



దాచేపల్లి : స్థానిక చాపలగడ్డలో నూతనంగా నిర్మించిన షాదీఖానా భవనం శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ గురువారం తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవనం స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు ప్రారంభిస్తారని చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డితో పాటుగా పలువురు అతిథులు పాల్గొంటారని, నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం, మైనార్టీ నేతలు పాల్గొనాలని సుభానీ కోరారు.

రేపు జాతీయ లోక్ అదాలత్

పిడుగురాళ్ల: డిసెంబర్ 9వ తేదీ రెండవ శనివారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.మురళీగంగాధర్‌రావు తెలిపారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు చూడాలని తెలియజేశారు. అలాగే పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కేసులను సామరస్యపూర్వకంగా రాజీచేసుకొని సత్వర న్యాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల ఆర్‌టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ముక్తేశ్వరరావు తెలియజేశారు. పవిత్ర కార్తీక మాసంలో ఆఖరి వారం ఆదివారం రాత్రి 8 గంటల నుంచి పంచారామాలకు, అన్నవరం, ద్వారాక తిరుమలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నెల 24వ తేదీన ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు అరుణాచల గిరి ప్రదక్షిణకు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. విజ్ఞాన, విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన విద్యా సంస్థలకు రాయితీతో బస్సులను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియజేశారు. ధనుర్మాసం వైష్ణవ దేవాలయాల యాత్రలకు ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు కోరిన రోజున అద్దె బస్సులను కల్పించటం జరుగుతుందన్నారు. శబరిమల 5 లేకా 7 రోజుల యాత్ర కొరకు లగ్జరీ బస్సు సౌకర్యం కలదని తెలిపారు. వివరాలకు డిపో మేనేజర్ 62210 85541,98495 056304 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

10న ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన

మాచర్ల: నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 10వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుంచి గుంటూరు రోడ్డులోని మహాలక్ష్మీ కోల్డ్ స్టోరేజి ఎదురుగా సీఎంఆర్ స్థలంలో నిర్వహించటం జరుగుతుందని, ఆర్యవైశ్య సంఘ నాయకులు పోలా శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులు కంభంపాటి అమర్‌లు గురువారం తెలిపారు. కావున ఈ కార్తీక వన సమారాధనకు నియోజకవర్గ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సీఎం జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి



మిట్టమీదిపల్లెలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు

వెల్దుర్తి: ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి గురువారం అన్నారు. మండలంలోని మిట్టమీదిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో మిట్టమీదిపల్లె, పిచ్చయ్యబావితండ, లోయపల్లి, కుంకుడుచెట్టు తండాలలో జరిగిన ఆంధ్ర రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. సచివాలయ పరిధిలోని సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా కోట్లాది రూపాయలు అందజేయటం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించి లబ్ధిదారులకు పొందిన లబ్ధిని వివరించారు. మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి మేకల కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కె.పాపిరెడ్డి, గ్రామ సర్పంచ్ అంబటి వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ బొజ్జా అంజిబాబు, ఎంపీటీసీ రామావత్ చిన నాగు నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, చిన గాలిరెడ్డి, సీతారామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

పిడుగురాళ్ల: పట్టణంలోని 13, 14 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జూలకంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, పులిబాలకాశి, వార్డు కన్వీనర్లు చింతల జానకి రామయ్య, కె.వి.రమణ, బత్తుల వెంకటేష్, షేక్ సుభాని, షేక్ సైదావలి, వార్డు నాయకులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్లు

గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రత్యేక శ్రద్ధ

మాచర్ల రూరల్: ఎన్నికల మేనిఫెస్టోలో 98శాతం హామీలను అమలుపరచి అందరికి అభివృద్ధి, సంక్షేమం అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెదమల్లుస్వామి చెప్పారు. గురువారం మండలంలోని కంభంపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన సాగిస్తున్నారు. ప్రజల వద్దకే పాలనతో గ్రామాలలో అభివృద్ధికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుజాతకోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, గొర్రెల పెంపకం దార్ల సంఘం చైర్మన్ బూడిద సైదులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, సర్పంచ్‌లు యశోదమ్మ, ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ మల్లారెడ్డి, ఎంపీటీసీ కాచిబోయిన వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కావూరి రామస్వామి, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.



కంభంపాడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

ఆడుదాం ఆంధ్ర పోస్టర్ల ఆవిష్కరణ

రెంటచింతల: గ్రామీణ ప్రాంతాలలోని యువతలో పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించి ప్రోత్సహించి వారిలో ప్రతిభను గుర్తించడానికే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించినట్లు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి, వివిధ శాఖాధికారులతో కలిసి ఆడుదాం ఆంధ్ర పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహించడానికి సీఎం జగన్ తలపెట్టిన ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆకాక్షించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, పని పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వివిధ ఆటలకు పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, ఈవోపీఆర్డీ జి.అనంత కోటేశ్వరరావు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆట వస్తువులను అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఎంపీపీ చౌడేశ్వరి, మండల ప్రత్యేక అధికారి మహాలక్ష్మి

ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

ఆర్‌డీవో రమాకాంత్‌రెడ్డి



పిడుగురాళ్ల: ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలని ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ సచివాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తప్పులు సరి చేసుకోవాలని, మరణించిన వారి ఓట్లు తొలగించటం, అడ్రస్ మార్పులు సక్రమంగా నమోదు చేయటం, రెండు, మూడు ఓట్లు ఉంటే ఒక దానికి మాత్రమే ఆధార్ లింక్ అయ్యేలా చూడటం చేయాలన్నారు. రాజకీయ పార్టీ నాయకులకు ఓటర్ లిస్ట్‌ను అందజేయాలని, వాటిల్లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లింగాల ధనలక్ష్మి, బూత్ లెవల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దు

వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గాంధీ

గురజాల : తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రజలకు చెబుతున్న మోసపూరితమైన మాటలు ఎవరూ నమ్మవద్దని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రజల నుంచి ఆధార్ కార్డులు సేకరించి సెల్ నెంబర్లకు వచ్చే ఓటీపీలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీకి చెందిన సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు చూస్తున్నారన్నారు. వారి మాటలను ఎవరూ నమ్మి ఆధార్ కార్డులు, ఓటీపీలు చెప్పవద్దన్నారు. పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, నగర పంచాయతీ కౌన్సిలర్ కుక్కమూడి అనిల్‌కుమార్, కర్రా గిరి బాబు, తదితరులున్నారు.

డివిజనల్ కో ఆపరేటివ్ అధికారిగా నాగ శ్రీనివాస్

నరసరావుపేట: డివిజనల్ కోఆపరేటివ్ అధికారిగా యు.నాగశ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ రహంతుల్లా, ఏపీ కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జె.పి.డి. టాండన్, కార్యదర్శి నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఏపీ గవర్నమెంట్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చినరామిరెడ్డి ఇతర ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియచేశారు.

మిరపలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఉద్యాన అధికారి ఎన్.సురేష్

మాచర్ల రూరల్: అధిక వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడి మిరప పంట ముంపునకు గురై నష్టం వాటిల్లే అవకాశముంటుందని, తేమ వలన వేర్ల ద్వారా మొక్క అవసరమైన పోషకాలను తీసుకోలేదని ఉద్యాన అధికారి ఎన్.సురేష్ అన్నారు. గురువారం మండలంలో పలు గ్రామాలలోని పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిరప పంట పూత, పిందె, కాయ దశలో ఉందన్నారు. పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే తొలగించాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలన్నారు. మొక్కలు ఉరకెత్తి తలలు వాల్చినట్లయితే లీటర్ నీటికి 10గ్రా. యూరియా, 10 గ్రా.బెల్లం కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. మరింత సమాచారం కోసం తనను సంప్రదించాలన్నారు.



ఎరువులను పరిశీలిస్తున్న అధికారులు

గురుకుల సంక్షేమ హాస్టల్ సందర్శన

పిడుగురాళ్ల: పట్టణంలోని గురుకుల సంక్షేమ బాలికల హాస్టల్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, న్యాయమూర్తి మురళీగంగాధర్‌రావు సందర్శించారు. స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు మాట్లాడుతూ... ఈ నెల 5వ తేదీ ఉదయం విద్యార్థులకు భోజనం సక్రమంగా అందలేదని దానిపై ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్, వంట మనిషి, విద్యార్థులతో చర్చించటం జరిగిందని దీనికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించటం జరుగుతుందని తెలిపారు. న్యాయమూర్తి గంగాధర్‌రావు హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్‌ను సందర్శిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, న్యాయమూర్తి మురళీ గంగాధరరావు

ఘనంగా ప్రతిష్టా మహోత్సవం

శావల్యాపురం: మండలంలోని శానంపూడి, ముండ్రువారి పాలెం గ్రామాల శివారులో పోలేరమ్మ తల్లి, రేణుకమ్మ, గంగమ్మ, పోతురాజు స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం గురువారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆగమ సిద్ధాంతి గుంటూరు శేషాచార్యులు ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్టా వేడుకలు ఉదయం 8.32 నిమి షాలకు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాపసాని విజయలక్ష్మి, పురేటి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, వైఎస్సార్ సీపీ నాయకులు తిరివీధి రమణారావు, జవంగుల బాబు, మండల కో ఆర్డినేటరు పాపసాని సురేష్, చింతా పేరయ్య పాల్గొన్నారు.

స్వీయరక్షణకు మార్షల్ ఆర్ట్స్

చిలకలూరిపేటటౌన్: స్వీయరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా చెప్పారు. న్యూషావలిన్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ సహకారంతో గురువారం పట్టణంలోని రజక కమ్యూనిటీ హాలులో విజేతలకు అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాన్‌సైదా మాట్లాడుతూ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌ను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. తద్వారా మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ జాన్‌సైదాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుంగ్ అకాడమీ గౌరవ అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్య, అకాడమీ మాస్టర్లు ఎస్‌కే దరియావలి, కురిచేటి బ్రహ్మయ్య, బత్తుల విక్రమ్, యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో జాన్‌సైదా

9 నుంచి అమరావతిలో సత్యాగ్రహ దీక్షలు

అచ్చంపేట: అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేందుకు అమరావతిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈనెల 9 నుంచి సత్యాగ్రహ దీక్షలు చేపట్టనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మునగోడు శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అచ్చంపేటలో సత్యాగ్రహ కరపత్రాలను ఆవిష్కరించారు. అగ్రిగోల్డ్ బాధితులంతా తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, సీపీఐ నాయకులు మధు, సంపంగి ఏడుకొండలు, రాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది మంది జూదరుల అరెస్టు

నాదెండ్ల: చిరుమామిళ్ల గ్రామ పరిధిలోని జంగాలపల్లె రోడ్డులో ఉన్న శ్మశాన వాటిక వద్ద కోతముక్క ఆడుతున్న పేకాట స్థావరంపై నాదెండ్ల పోలీసులు దాడి చేశారు. 9 మంది జూదరులను అదుపులోకి తీసుకుని, రూ.5,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బలరామ్‌రెడ్డి తెలిపారు.

రెగ్యులర్ అయిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత

మాచర్ల: అమ్మవారి సమక్షంలో నిరంతరం అడిగొప్పలలోని నిదానంపాటి అమ్మవారి సేవకు వస్తున్న నలుగురు ఉద్యోగులను పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించటం ఎంతో మంచి కార్యక్రమమని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో రెగ్యులర్ అయిన ఉద్యోగులకు ఆయన నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దేవదాయ శాఖతో పాటు అనేక సంస్థలలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా అడిగొప్పల నిదానంపాటి అమ్మవారి ఆలయ ఈఓ శిరిగిరిరాజు నరసింహబాబు సమక్షంలో రెగ్యులర్ అయిన ఉద్యోగులు రామకృష్ణ, నరేష్, కోటేశ్వరరావు, రవికుమార్‌లకు నియామక పత్రాలు అందజేశారు. దుర్గి మండలానికి చెందిన పలువురు నాయకులు పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, ఓబులేశునిపల్లె సర్పంచ్ పెద్దన్న, నవీన్‌కుమార్ చారి పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే. ఈఓ నరసింహబాబు

బాధిత కుటుంబ సభ్యులకు చెక్ అందజేత

దాచేపల్లి : మండలంలోని శ్రీనగర్‌కి చెందిన దొప్పలపూడి మహేష్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లక్షరూపాయల చెక్‌ను నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లాలో గురువారం అందజేశారు. దొప్పలపూడి మహేష్, అతని భార్య రమాదేవి వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు. వీరికి ముగ్గురు సంతానం. ఇటీవల మాచర్ల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జరిగిన ఘటనను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు. సీఎం సహాయ నిధి నుంచి రూ.లక్ష మంజూరు చేస్తున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు. మంజూరైన చెక్‌ను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత పిల్లలకు అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ కూసం నాగిరెడ్డి, ఎంపీటీసీ ఆకూరి కాశీరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం జోనల్ ఇన్‌చార్జి మాశెట్టి బుజ్జి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వంగా పద్మావతి తదితరులున్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

వైఎస్సార్ బీమా నగదు అందజేత

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి అన్నారు. పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని 6వ వార్డుకు చెందిన రమావత్తు బుజ్జిబాయి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించటం జరిగింది. వైఎస్సార్ బీమా ద్వారా సాధారణ మరణానికి లక్ష రూపాయలు నగదును ఆమె కుటుంబ సభ్యులకు అందే విధంగా చూడటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మట్టిఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అజ్మీర శారద, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



రమావత్తు బుజ్జిబాయి కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న వైస్ చైర్మన్, కౌన్సిలర్

దివ్యాంగులకు ట్యాబ్‌లు పంపిణీ

నకరికల్లు: భవితకేంద్రాల ద్వారా ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా విద్యతో పాటు ఫిజియో థెరపీ సేవలు కూడా అందిస్తున్నట్లు ఎంఈవో-2 ఎస్.ప్రసాద్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితకేంద్రాల ద్వారా దివ్యాంగులను గుర్తించి నైపుణ్యం పెంపొందించేందుకు ఆటపాటలతో కూడిన విద్యను నేర్పిస్తారని అన్నారు. అవసరమైన వారికి ఫిజియోథెరపీ వ్యాయామాలు నేర్పించడం, స్పీచ్‌థెరపీ ఇస్తారని అన్నారు. గుండ్లపల్లి ఉన్నత, ఉర్దూ పాఠశాల, చల్లగుండ్లలోని రాజీవ్‌గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒక్కొక్కరికి ఒక్కో ట్యాబ్ చొప్పున ముగ్గురికి అందజేశారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

శావల్యాపురం: గ్రామపంచాయతీలకు ఆదాయం పెంపుదలపై పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 3 వేల జనాభా దాటిన పంచాయతీలకు వేల్పూరు, శావల్యాపురం, పొట్లూరు, కారుమంచి, మతుకుమల్లి తదితర పంచాయతీలకు ప్రభుత్వం క్యూర్ కోడ్ కల్గిన డిజిటల్ మిషన్లు మంజూరు చేసిందన్నారు. ఇక నుంచి ఈపంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు డిజటల్ క్యూర్ విధానంలో చేయాలన్నారు. అలాగే గ్రామ పంచాయతీలో చేపల చెరువులకు వేలంపాట ద్వారా వచ్చే నిధులు పెండింగ్‌లో లేకుండా వసూలు చేయాలన్నారు. సాధారణ పరిపాలన విధానంలో భాగంగా సమావేశాలు నిర్వహణ పంచాయతీ నిధులు వినియోగం సాధారణ పరిపాలన విధానం తదితర వాటి గురించి విధి విధానాలను వివరించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్‌డి పి.సుగుణ, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర స్వామి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామయ్య

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట: మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం యూటీఎఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.వి జయసారధి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉపాధ్యాయు లు సర్వీసు రూల్స్, బదిలీలు, పీఎఫ్ అకౌంట్స్ త్వరగా కల్పించాలని, మున్సిపల్ పరిధిలో డీవైఈవై పోస్టులు, అర్బన్‌లో ఎంఇవో పోస్టు లు కేటాయించాలన్నారు. ఏళ్లతరబడి లేని ప్రమోషన్లు, తదితర డిమాండ్లను వెంటనే కల్పించాలన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.